క్లుప్తంగా

వైభవంగా రాజశ్యామల హోమం


హోమానికి అంకురార్పణ చేస్తున్న స్వామీజీలు

పెందుర్తి: విశాఖ శ్రీశారదాపీఠంలో రాజశ్యామల, వనదుర్గ, సుదర్శన నారసింహ హోమాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ క్రతువులో తొలిరోజు పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ ప్రత్యేక పూజలతో అంకురార్పణ చేశారు. శారదామాతకు విశేష పూజలు, గణపతి పూజ, సంకల్పం, దీక్షాధారణ, ప్రధాన మండపారాధన, అగ్నిమథనం, అగ్ని ప్రతిష్ట చేశారు. హోమ క్రతువులు, చతుర్వేద పారాయణ, మంగళవాయిద్యాల నడుమ విశేషంగా హోమాలు జరిపారు. ఆదివారం పూర్ణాహుతితో హోమ క్రతువు ముగుస్తుందని పీఠం ప్రతినిధులు తెలిపారు.

వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం


సబ్బవరం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

సబ్బవరం: సబ్బవరం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం శనివారం ప్రారంభమైంది. వచ్చే నెల 6వ తేదీ వరకూ శిబిరం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి శిరీష తెలిపారు. ప్రతి రోజూ ఒక్కో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు.విద్యార్థులకు పెయింటింగ్,క్రాఫ్ట్,డ్రామా,నీతి కథలు,వార్తా పత్రికలు చదవడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ముగింపు రోజు బహుమతులు అందజేస్తామన్నారు. శిబిరంలో రిసోర్స్‌పర్సన్ చందుతో పాటు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు బలగాల కవాతు


ముత్యాలమ్మపాలెంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

పరవాడ: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు వీలుగా శనివారం వివిధ ప్రాంతాల్లో పోలీసులు, కేంద్రబలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. శాంతి యుతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని సూచిస్తూ ముత్యాలమ్మపాలెం, వాడచీపురుపల్లి, తిక్కవానిపాలెం, పెదముషిడివాడ, కన్నూరు, మడకపాలెం గ్రామాల్లో కవాతు నిర్వహించినట్టు సీఐ ఎస్.బాలసూర్యారావు చెప్పారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత


సమావేశంలో మాట్లాడుతున్న నాగపేర్రాజు

పరవాడ: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకుని ప్రశాంతంగా జీవించాలని సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధి మల్లిమడుగుల నాగపేర్రాజు అన్నారు. పరవాడ రామాలయంలో శనివారం నిర్వహించిన ఫౌండేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏకాదశి రోజు నగర సంకీర్తన, ప్రతీ పౌర్ణమికి గ్రామంలో భక్తులంతా సామూహిక హారతి కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. సామూహిక హారతి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా దేవాలయాలు శక్తి కేంద్రాలు రూపొందుతాయన్నారు. సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు వి.అప్పలరాజు, ఎం.రాజునాయుడు, వి.అప్పారావు, ధర్మ ప్రచారక్ వెన్నల అప్పలనాయుడు పాల్గొన్నారు.

డెవలప్‌మెంట్ వాచ్

రాచ బాట


రూ.4.20 కోట్లతో నిర్మించిన పెదగాడి-చింతగట్ల శీలగట్టు రహదారి


రూ.1.98 కోట్లతో జీఆర్‌టీఎస్ రహదారి నుంచి విస్తరించిన పులగానివానిపాలెం రోడ్డు

ప్రజలకు ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అందించి భరోసా కల్పించిన ప్రభుత్వం..అభివృద్ధి ఫలాలను కూడా అదే స్థాయిలో అందించింది. పెందుర్తి నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లు అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తున్నాయి. దీర్ఘకాలికంగా గుంతలు, అధ్వానంగా ఉన్న అనేక ప్రాంతాల్లోని రోడ్లను ప్రభుత్వం నిర్మించింది. రహదారులు లేక ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు ఉపశమనం కలిగించింది. నియోజకవర్గంలోని విలీన ప్రాంతాల్లో రహదారులు సుందరంగా ముస్తాబయ్యాయి. నూతనంగా రహదారులు నిర్మించడంతో ఆయా గ్రామాలకు దూరం కాస్తా దగ్గరైంది. దీంతో ప్రజలు ప్రభుత్వ పనితీరు పై ప్రశంసలు కురిపిస్తున్నారు.
- పెందుర్తి


రూ.2.99 కోట్లతో విస్తరించిన సుజాతనగర్ ప్రధాన రోడ్డు


రూ.12 కోట్లతో నిర్మించిన పెందుర్తి-సబ్బవరం ప్రధాన రహదారి

ప్రచార హోరు..


వాడచీపురుపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సత్యనారాయణ, పార్టీ నాయకులు

పరవాడ: మండలంలోని వాడచీపురుపల్లి, నాయుడు**పాలెం గ్రామ పంచాయతీల్లో** పెందుర్తి వైఎస్సార్‌సీపీ **ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి** అదీప్‌రాజ్, అనకాపల్లి **ఎంపీ అభ్యర్థి బూడి ముత్యా**లనాయుడులకు మద్ద**తుగా పార్టీ నాయకులు** ఎన్నికల ప్రచారం ముమ్మరం **చేశారు. పెందుర్తి** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి **అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తండ్రి** సత్యనారాయణ స్థానిక **నాయకులతో కలిసి** శనివారం వాడచీపురుపల్లి, **నాయుడుపాలెం గ్రామాల్లో** ఎన్నికల ప్రచారం నిర్వ**హించారు. నాయుడుపాలెం** శివారు హస్తినాపురం, **వాడచీపురుపల్లి గ్రామాల్లో** చెరువు పనుల్లో నిమ**గ్నమైన ఉపాధి కూలీలను** కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతిపక్ష నాయకులు ఓట్ల కోసం చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ నెల 13 జరిగే ఎన్నికల్లో మళ్లీ ఫ్యాను గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్‌ను, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదీప్‌రాజ్ తండ్రి సత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, ఉప సర్పంచ్ ఆర్.ముత్యాలు, నాయకులు బండారు కృష్ణబాబు, యమహానాయుడు, బండారు శ్రావణ్, గంగరాజు, మాసవరపు అప్పలనాయుడు, దాలిపల్లి సోమునాయుడు, రాజాన సత్యనారాయణ, కె.ఎస్.నాయుడు, చుక్క సన్యాసినాయుడు, కె.నరేష్, వాడచీపురుపల్లి నుంచి వైస్ ఎంపీపీ బి.అప్పలరాజు, ఎంపీటీసీ పుష్పాచంద్రరావు, నాయకులు బురద రాజు, కె.తాతాజీ, ఎం.అప్పారావు, కె.సోమునాయుడు, చరణ్, దేముడుబాబు, గెద్దం బాబూరావు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటేయండి


పాలిశెట్టి సురేష్ రాజ్ ఆధ్వర్యంలోఎమ్మెల్యే అదీప్‌రాజ్‌ను గజమాలతో సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు


ఈవీఎం నమూనా చూపించి ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

- ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్
- పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం

సబ్బవరం: మీరు వేసే ఓటు 5 సంవత్సరాల భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఎమ్మెల్యే,పెందుర్తి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. మండలంలోని ఆరిపాక,నారపాడు పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనకు చంద్రబాబు పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 2014 ఎన్నికల్లో 600 పైచిలుకు హామీలు ఇచ్చిన చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత ఏ విధంగా ప్రజలను మోసం చేశారో మనమంతా చూశామన్నారు. ఆరిపాక గ్రామంలో సంక్షేమంతో పాటు రూ.3 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పంచాయతీ పరిధిలో 237 మందికి ఇంటి స్థలాలు అందజేయడంతో పాటు గృహ నిర్మాణాలు చేపట్టామన్నారు. ఈ నెల 13న నిర్వహించే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్,ఆరిపాక సర్పంచ్ పాలిశెట్టి పార్వతి, నాయకులు బోకం రామునాయుడు,రాపేటి రాము,బోను గంగునాయుడు,గొర్లి రాజేష్,కర్రి శ్రీను,యడ్ల నాయుడు, ఎస్‌పీ రాజు,మాజీ సర్పంచ్ పాలిశెట్టి పైడిరాజు,మాజీ ఎంపీటీసీ మళ్ల కోటేశ్వరరావు,ఉప సర్పంచ్ శరగడం శ్రీనివాసరావు,సచివాలయ కన్వీనర్ బండారు రమణ,శరగడం శంకరరావు,బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు,మజ్జి రాము,కరక శంకర్,శరగడం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా హారతులు

ఆరిపాక పంచాయతీ పరిధిలోని ఆరిపాక,పెదయాతపాలెం,చినయాతపాలెం,నారపాడు పంచాయతీ పరిధిలోని నారపాడు,అమ్ములపాలెం,బలిజపాలెం గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు బ్రహ్మరథం పట్టారు.ఆరిపాకలో పాలిశెట్టి సురేష్ రాజ్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు.పెదయాతపాలెంలో సీతారాములను దర్శించుకొని ప్రచారం చేపట్టారు.

- నారపాడు పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ మామిడి లక్ష్మి,కొండాజీ,మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ సేనాపతి దుర్గారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు,అభిమానులతో కలిసి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రచారం నిర్వహించారు.


అదీప్‌రాజ్‌కు స్వాగతం పలుకుతున్న కోలాట బృందాలు

'గంటా'కు ఓటుతో బుద్ధి చెప్పండి

- ప్రజలకు నిత్యం అందుబాటులో వుండే నన్ను మరోసారి ఆశీర్వదించండి
- పంచ గ్రామాల భూ సమస్యకు చంద్రబాబే కారణం
- భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న 98వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు


లండగరువులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సింహాచలం: గెలిచిన తర్వాత ప్రజలకు ముఖం చూపించని, ఇంటికి వెళ్తే మేడ దిగి రాని వ్యక్తి టీడీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. అలాంటి వ్యక్తి మీకు కావాలా... అని ప్రశ్నించారు. కనీసం ప్రజలను కలిసి ఓటు అడగడానికి కూడా ఓపిక లేని వ్యక్తి గంటా అని... అటువంటి వ్యక్తికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. భీమిలి నియోజకర్గం పరిధి జీవీఎంసీ 98వ వార్డులోని లండగరువు, అడవివరం, చాకిరేవుకొండ, సాయినగర్, శిడగంవీధిలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ చేపట్టి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా రూ.2.70 లక్షల కోట్లు అవినీతికి తావు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు అందించిన రియల్ హీరో అని కొనియాడారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు పాలనకు, ఐదేళ్ల సీఎం జగన్ పాలనకు ఉన్న తేడాను గమనించాలన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే పథకాలు అందించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు.

చంద్రబాబు వల్లే పంచగ్రామాల భూ సమస్య

సింహాచలం దేవస్థానంతో ముడిపడి ఉన్న పంచ గ్రామాల భూ సమస్య 1996లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వచ్చిందన్నారు. అప్పుడే రైతుల హక్కులను కాలదోస్తూ దేవస్థానానికి పట్టాలు ఇచ్చిన విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. అలాంటి భూ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న వ్యక్తి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఇళ్ల మరమ్మతుల కోసం అధికారికంగా జీవో ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చంద్రబాబు వస్తే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, ఇన్‌చార్జి ఎర్ర వరహానరసింహం, అడవివరం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు కర్రి సత్తిబాబు, నడింపల్లి రామరాజు, బోర కృష్ణారెడ్డి, బొట్టా శ్రీను, ఆదిరెడ్డి, మజ్జి ధర్మా, ఆకుల నాగరాజు, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

అండగా ఉంటారు.. ఆదరించండి


గంగిరెడ్ల కాలనీలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేస్తున్న అన్నంరెడ్డి శిరీష

సబ్బవరం: ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సతీమణి అన్నంరెడ్డి శిరీష శనివారం సబ్బవరం ఎంపీటీసీ-4 పరిధిలోని గొర్లివానిపాలెం,గంగిరెడ్లకాలనీ,జగనన్న కాలనీ,పాత సబ్బవరం,టీచర్స్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఉండే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ను, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. ఆమె వెంట మాజీ ఎంపీపీ గొర్లి ఉమా మహేశ్వరరావు, నాయకులు గొర్లి అచ్చెంనాయుడు,గొర్లి పైడన్నతో పాటు అధి సంఖ్యలో పార్టీ శ్రేణులు,అభిమానులు పాల్గొన్నారు.

చందనం అరగదీత సిబ్బందికి నూతన వస్త్రాలు


సిబ్బందికి నూతన వస్త్రం, చందనం చెక్క అందజేస్తున్న దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శనివారం తొలివిడత చందనం అరగదీత ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి నూతన వస్త్రాలతో పాటు చందనం చెక్కలను దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ఏఈవోలు ఎన్.ఆనంద్‌కుమార్, సూపరింటెండెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి వైఎస్సార్‌సీపీ నాయకులు


ఎమ్మెల్యే అదీప్‌రాజ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సూరిబాబు

పరవాడ: వైఎస్సార్‌సీపీని వీడిన పలువురు శనివారం తిరిగి సొంతగూటికి చేరారు. పి.బోనంగి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గండి సూరిబాబు ఇటీవల బీజేపీలో చేరారు. కూటమి రాజకీయాలు నచ్చక తిరిగి సొంత గూటికి రావాలని నిర్ణయించుకున్నాడు. దీంతో మాజీ ఎంపీటీసీ దెక్క శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సమక్షంలో పార్టీలో చేరారు. అదీప్‌రాజ్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సూరిబాబు అన్నారు. ఎం.సంజీవరావు, కప్పరాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వార్డు సభ్యురాలు రమాదేవితో నాయకులు

అదేబాటలో వార్డు మెంబర్

నాయుడుపాలెం పంచాయతీ వార్డు సభ్యురాలు వెన్నల రమాదేవి శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు.15 రోజుల కిందట జనసేనలో చేరిన ఆమె మళ్లీ సొంత గూటికి చేరారు. వైఎస్సార్‌సీపీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తండ్రి సత్యనారాయణ శనివారం హస్తినాపురం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా రమాదేవిని వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య పాల్గొన్నారు.

లగిశెట్టిపాలెంలో చోరీ

- 6 తులాల బంగారంతో పాటు
- రూ.14 వేలు అపహరణ


వేలి ముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీమ్, సీఐ రమణ

సబ్బవరం: మండలంలోని ఆరిపాక శివారు లగిశెట్టిపాలెంలో శుక్రవారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు బీరులో ఉన్న 6 తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.14 వేల నగదు అపహరించుకుపోయారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన అండిబోయిన చక్రధర్ శుక్రవారం రాత్రి 11 గంటల వరకూ ఇంట్లో నిద్రించారు.ఉక్కపోతగా ఉండడంతో తలుపులు దగ్గరకు వేసి సమీపంలోని గుడి ఆవరణలో నిద్రపోయారు.వేకువ జామున 5.30 గంటల సమయంలో నిద్రలేచి ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా లోపల గడియ పెట్టి ఉంది. ఇంటి వెనుకవైపు తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంటో బీరువా తెరిచి ఉండడంతో కంగారు పడి పక్క ఇంట్లో ఉన్న తండ్రి కోటి రాజుకు సమాచారం అందించారు. చోరీపై పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ పిన్నింటి రమణ పరిశీలించారు.క్లూస్ టీమ్ వేలి ముద్రలను సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్ల వితరణ


హెచ్‌పీసీఎల్ అందించిన కంప్యూటర్స్

సబ్బవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్‌పీసీఎల్) సంస్థ సీఎస్ఆర్ నిధులతో 5 కంప్యూటర్లు అందజేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సీతాలక్ష్మి శనివారం తెలిపారు. కంప్యూటర్లు అందజేయడానికి కృషి చేసిన హెచ్‌పీసీఎల్ హెచ్ఆర్ మేనేజర్ కాశీచరణ్‌కు కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ వీవీఎస్ గోపాల కృష్ణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.